ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 24 జూన్ , 2025 | పేజీలు : 08

## రామకృష్ణను పరామర్శించిన ఆర్‌టిఐ కమిషనర్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్య మంత్రి పిఆర్‌ఓ దుడుక రామకృష్ణను సోమవారం ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస రావు, జర్నలిస్టులు పి.నాగరాజు రెడ్డి, నీల కిరణ్, ఇంద్ర సేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు రాసాల నరసింహ యాదవ్ తదితరులు ఉన్నారు.



# వేగంగా అంభ భవానీ ఎత్తిపోతల పనులు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/చందంపేట:** నల్లగొండ జిల్లా చందంపేట మండలం వైజాగ్ కాలనీ వద్ద ఉన్న అంభ భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఏమైనా అడ్డంకులు, ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆమె సూచించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, భూ సేకరణ సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నీటి ఆధారంగా 11 గ్రామాలలోని సుమారు 13వేల 48 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు గాను 184కోట్ల వ్యయంతో అంభ భవాని ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇప్పటి వరకు అప్రోచ్ కెనాల్ పూర్తికాగా, పంపుహౌజ్ దాదాపు మూడవ వంతు పూర్తయిందని, ప్రెసర్ మెయిన్ పైప్‌లైన్ ప్రస్తుతం పనులు నడుస్తుండగా, అన్ని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఈప్రాజెక్టు ద్వారా ఆగస్టు నాటికి సాగునీటిని అందించాలనే లక్ష్యంగా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఇటీవలే జిల్లా కలెక్టర్ భూ సేకరణపై 32లక్షలు విడుదల చేయగా ఎంఎల్‌ఏ ఆధ్వర్యంలో నిర్వాసితులకు చెక్కుల పంపిణి కూడా జరిగిందని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డివో రమణారెడ్డి, ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ బద్రునాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలమందయ్య, డిప్యూటి ఇంజనీర్ ప్రభాకర్, ఏఈ శివరాజ్, ప్రాజెక్టు మేనేజర్ దినేష్, రమేష్, నేరేడుగొమ్ము తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

### ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నల్గొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి, రేకులగడ్డ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలను సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సౌకర్యాలు, ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకున్నారు. కంబాల పల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో మంచినీటికి ఇబ్బంది ఉన్నదని ఉపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం చందంపేట మండల పరిధిలోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేరా అని తెలుసుకొని నర్సింగ్ అరుణ అందుబాటులో లేకపోవడంతో ఆమెపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వైద్య శాలలో సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డివో రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌బాబు, ఎంపిడివో లక్ష్మి, ఎస్‌ఐ లోకేష్, అనిల్, మంజుల ఉన్నారు.



## పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మున్సిపాలిటీకి రూ.13 కోట్ల 60 లక్షలతో, మండలంలోని గ్రామాలకు రూ.9 కోట్ల 50 లక్షలతో హెచ్‌ఎండిఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు గంజి మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఎండ్లలో హెచ్‌ఎండిఏ నిధులు రూ.75 కోట్లు వస్తే ఒక్క సంవత్సరంలో రూ.56 కోట్లు తీసుకొచ్చామని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, పది సంవత్సరాలలో ఏ పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి 3500 ఇండ్లు ఇచ్చిందని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఎండి ఆవెస్ చిస్తీ, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖాబాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జాంగిర్, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, నాయకులు కొండల్ రెడ్డి, నానం కృష్ణా, జంగయ్య, వెంకటస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ అధిక లాభాలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ అదికా లాభాలు పొందవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. భువనగిరి మండలం నందనం గ్రామంలో డా.ఎ.శ్రీనివాస్ (మొత్తం 23 ఎకరాల విస్తీర్ణం) పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేయడం జరుగుతుంది. పంట వేసిన 4 వ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ లో పంట చేతికి అంది వస్తుంది తెలిపారు. అదేవిధంగా డ్రిప్పు పైపులకు కూడా రాయితీలు అందించబడును. ఎస్సి ఎస్టిలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయబడును. తోట నిర్వహణ యాజమాన్య ఖర్చుల కొరకు మరియు అంతర పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏడిఏ వెంకటేశ్వర్లు, రైతు సమాఖ్య సభ్యులు విజయపాల్ రెడ్డి, ఉద్యాన అధికారులు మాధవి పాల్గొన్నారు.



# డ్రైనేజీ గుంటల్లో మంచినీటి పైపులైన్..

### ప్రజారోగ్యంతో చెలగాటం...

### రోజూ రంగు మారిన నీటి సరఫరా...

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచి నీరు సురక్షితమేన అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా స్థానికంగా 5,6 వార్డులలో సరఫరా అవుతున్న నీరు రంగు మారి వస్తున్నట్టు ఆ వార్డు ప్రజలు తమ గోడు వెళ్లబోస్తున్నారు. ఈ వార్డు లలో పలుచోట్ల మురుగు నీటి డ్రైనేజీ కాలువల్లో పైపులైన్లతో పాటు ముఖ్యమైన గేట్ వాల్వ్ లు ఉండటం అక్కడ తరచూ లీకేజీలు ఉండటంతో అదే నీరు సరఫరా అవుతున్నట్లు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రం తెలిపారు. మంచినీటి పైపులైన్లో డ్రైనేజీ నీరు కలిసి సరఫరా అవటం వలన అది మరింత ప్రమాదకరంగా పరిణమించి ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నట్లు వారన్నారు.కొళాయిల ద్వారా కలుషిత నీరు వస్తోందని . కొంతకాలంగా నీటిని శుద్ధి చేయకుండా నేరుగా నదిలో నీటిని ట్యాంకులకు ఎక్కించి అదే రంగు మారిన నీటితో పాటు డ్రైనేజీ నీరు కలిసి సరఫరా అవుతూ ఉండటంతో ఆయా వార్డు ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. మున్సిపాలిటీలో నీటి సమస్య దీర్ఘకాలంగా ఉన్నప్పటికీ పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలేదని అధికారులకు ఎన్నోసార్లు తమ గోడును వెళ్లబోసినా పట్టించుకునే నాధుడే లేడని మాజీ వైస్ చైర్మన్ తెలిపారు. అసలే వర్షాకాలం కావడంతో కలుషిత నీటితో ఇబ్బందులు మరింత పెరిగే ప్రమాదం ఉందని వరన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి వార్డులో కలుషిత నీరు సరఫరా కాకుండా డ్రైనేజీ నీటిలో ఉన్న పైపులైన్లు గేటు వాల్వులను మార్చాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## బియ్యం పంపిణీ

ప్రజాపక్షం/మోటకొండూర్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కొండాపురంలో ఇటీవల మరణించిన గూడేటి ఎల్లమ్మ కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యంను కొండాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గూడేటి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, పంజల పెంటయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల సత్తిరెడ్డి, గూడేటి భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి: మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. సోమవారం సంత చౌరస్తాలో ప్రజలకు డ్రగ్స్ నివారణపై పోలీస్ సిబ్బంది కళాబృందంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మన పిల్లలు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చూడాలని, ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది రాంబాబు, మహేష్, సాయి, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి కిష్టయ్య చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. సమాచారం తెలిసిన వెంటన వారి దశదినకర్మకి (ఏజెఆర్ ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, నారమళ్ళ ఉప్పలయ్య, చవా వెంకటేష్, బూడిద పాపయ్య, మల్లెం నరేష్, నాగలి యాదయ్య, బూడిద నరసింహ, బూడిద సుఖేందర్, ఎడవల్లి నరేష్, ఎడవల్లి రమేష్, ఎజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ 11వ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ఈనెల 28న పోచంపల్లి స్థానిక టై అండ్ డై హాలులో జరిగే సిపిఐ పార్టీ 11వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ అధ్వర్యంలో ఆదివారం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజానీకం సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసేది ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారాలకై పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటున్న ఏకైక పార్టీ సిపిఐ అని పునరుద్ఘాటించారు. ఈ మహాసభలలో ప్రజా సమస్యలను చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుని ఆమోదించుకొని భవిష్యత్తు ప్రణాళికలు రచించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీల కతీతంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోదళ్ళ భూషణ్, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, మండల సహాయ కార్యదర్శి ముసునూరి రాములు, రైతు సంఘం నాయకులు సుర్కంటి సాయి రెడ్డి, మూషం శివకంసాని యాదగిరి, వంగరి నరసింహ పాల్గొన్నారు.

## ఆర్‌డిఒపై చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/చౌటుప్పల్ : సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ కార్యాలయం వెళ్లిన ప్రజలతో సమస్యలు వినకుండా దురుసుగా ప్రవర్తిస్తున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి పై తగు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం భువనగిరి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం ధర్మోజీ గూడెం గ్రామానికి చెందిన గునగంటి వెంకటేశం వినతి పత్రం అందజేసారు. 16 వ తేదీన ఆర్డీఓ కార్యాలయంలో తన భూమి సర్వే చేయడానికి జిల్లా సర్వేయర్‌ను పిలిపించి హద్దు రాళ్లు చూపించాలని మూడు నెలలు గడుస్తున్నా సర్వే చేయడం లేదని ఆర్డీఓ శేఖర్ రెడ్డిని కోరగా మాకే జిల్లా సర్వేయర్ దొరకడం లేదు మీ పని జరగదు అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అదే రోజున సమస్యలపై ఆర్డీఓ కార్యాలయానికి వచ్చిన మహిళలను సుమారు రెండు గంటల పాటు వారిని కార్యాలయంలోనే నిలబెట్టారని అందుకు సాక్ష్యంగా 16వ తేదీ కార్యాలయ సిసి టివి ఫుటేజీ పరిశీలించి ఆర్డీఓ పై తగు చర్యలు తీయసుకోని సాధారణ ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని వెంకటేశం వినతి పత్రంలో కోరారు.

## ప్రభుత్వ భూములు ఇల్లు లేని పేదలకు పంచాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : జలాల్ పూర్ గ్రామంలోని సర్వే నెంబరు 80లోని 12 ఎకరాల భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో సర్వే నెంబరు 80లో గుడిసెలు వేసుకుంటున్న వారికి మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల నాయకత్వంతో కలిసి ఆయన గుడిసెలు వేసుకున్న కేంద్రాన్ని సందర్శించి అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ గుడిసె వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం మండల ఎపిఒగా నారాయణ

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలం ఉపాధి హామీ పథకం నూతన ఏపీఓగా ఎర్ర నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తుర్కపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం గతంలో ఏపీఓ పనిచేసిన లింగంపల్లి నర్సయ్య యాదగిరిగుట్ట మండలానికి బదిలీ అయ్యారు. యాదగిరిగుట్టలో పనిచేసిన ఎర్ర నారాయణబదిలీపై తుర్కపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అందుబాటులో ఉంటూ తుర్కపల్లి మండలాన్ని జిల్లాలో మొదటి స్థానానికి తేవడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ యశోద, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, భాస్కర్, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీలత, వెంకటేశ్వర్లు, ఫీల్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఇంద్రయ్య, మహేష్, పెంటయ్య, కల్యాణి, కవిత, సుజాత, జయ లక్ష్మీ పాల్గొన్నారు.





## అంబేద్కర్ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/అడ్డగూడూరు : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో 25/06/2025 బుధవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహ ఆవిష్కర్త పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు, సబండ వర్గాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ సుధీర్, మండల కిరణ్, తలపాక మహేష్, కందుల ప్రశాంత్, బోడ యాదగిరి, కడియం సంజీవ, బాలెంల బాబురావు, సోమయ్య వీరయ్య, రాములు, రణధీర్ పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ చౌటుప్పల్ నూతన అధ్యక్షుడిగా తిరందాస్ జగన్నాథ్

ప్రజాపక్షం/చౌటుప్పల్ :లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ 10వ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం చౌటుప్పల మున్సిపాలిటీలోని లయన్స్ భవనంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా తీరందాస్ జగన్నాథ్, కార్యదర్శి పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్యలు ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మల్టిపుల్ చైర్పర్సన్ తీగల మోహన్ రావు విచ్చేసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలోనే 210 దేశాలలో ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలను సేకరించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు చెరుపల్లి నరసింహ, సత్యనారాయణ, రవీంద్రరావు, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, మొగుదాల రమేష్ గౌడ్, గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాస చారి, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొనసం రాంరెడ్డి, శ్రీనివాస ప్రసాద్, చింతల తిరుమలరెడ్డి, భాస్కర్ రెడ్డి, వేముల నరసింహ, కామిశెట్టి భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, బత్తిని రఘు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ, కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని, పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకోండి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రభుత్వ పోరంబోకు భూముల ఆక్రమణ అడ్డుకోవాలని కోరుతూ సిపిఐ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రగతిశీల యువజన సంఘం సంయుక్తంగా సోమవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని సమపోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 210లో 7.15 గుంటల పోరంబోకు భూమిని శివారెడ్డి గూడెంకు చెందిన కొంత మంది కబ్జా చేశారని ఈ ఆక్రమ కబ్జాలను వెంటనే ఆపాలని సీపీఐ /ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ, అఖిల భారత రైతు కూలీ సంఘం, ప్రగతిశీల యువజన సంఘం ప్రతినిధి బృందం మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ/ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన, భూమిలేని పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను కొంత మంది వ్యక్తులు అక్రమంగా అక్రమించుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.





## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/చివ్వేంల:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామనిచెప్పారు, కాని ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని, ప్రతి గ్రామంలో కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చి మిగతా ప్రజలను నిరుపేదలను మోసం చేస్తున్నారని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య అన్నారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మల్లయ్య, భాషిపంగు సునీల్, కోడి బండ్లయ్య, వీరబోయిన వెంకన్న, ఎడ్ల వెంకన్న, అభిమాన వెంకన్న, నల్లగొండ లింగయ్య, మధుసూదన్, వెంకన్న పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** సూర్యాపేట జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి మాట్లాడుతూ పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింహరావు, నందిపాటి సతీష్, గట్టు సతీష్, పాల్వాయి నాగయ్య, నర్సింహరావు, సునిత, బిక్షం పాల్గొన్నారు.

## వరుణ దేవుడు కరుణించాలని ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కత్తేర, రోహిణికార్తులలో అడప దడప వర్షాలు పడి వర్షాకాలంలో పడాల్సిన వర్షాలు వర్షాకాలం మొదలైనప్పటి నుంచి సరైన రీతిలో పడకపోవడంతో వేసిన పంటలు ఎండలకు వాడిపోతున్నాయి. వరుణదేవుడు కరుణించాలని గ్రామాలలో శివాలయాలలో శివుని లింగం నీటితో నిండాలని ప్రజలు బిందలతో నీల్లు పోస్తూ ఆరాధిస్తున్నారు. అయినా వరుణ దేవుడు కరుణించడం లేదని రైతులు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోట కొండూరు మండలంలో వరి పంటలతో పాటు పత్తి పంటలు అధికంగా వేశారు. విత్తిన పత్తి గింజలు అడపాదడప వానలకు మాడి మసైపోయినాయి. మళ్లీ విత్తుదామంటే సరైన వర్షాలు లేక కాలానుగణంగా అదును తప్పుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైన సకాలంలో వర్షాలు పడి రైతులకు మేలు జరుగాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# అభినవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**

ప్రజాపక్షం/కోదాడ: చెస్ క్రీడలో ఆసియన్ ఛాంపియన్‌గా ఎదిగి కోదాడ పట్టణ పేరును ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మేకల అభినవ్ చిరస్మరణీయుడని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా అభినవ్ 35వ జయంతిని పురష్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెస్ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో అభినవ్ మృతి చెందడం భారత దేశ క్రీడా రంగానికి తీరనిలోటు అన్నారు. అభివన్ పేరిట స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పది ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి నగదు ప్రోత్సహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ, పిసిసి డెలి



గెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటి చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ షేక్ బషీర్, మండల విద్యాధికారి సలీంషరీఫ్, పయిడిమర్రి సత్యబాబు, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, కమదన చందర్‌రావు, పంది తిరపతయ్య, నామ నర్సింహరావు, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని వృథా చేయొద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మిషన్ భగీరథ పథకంలో ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటిని సమర్థంగా వినియోగించువాలని, రోడ్లపై చెత్తను వేయకుండా పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. సోమవారం 20 వార్డులోని జమ్మిగడ్డలో 100 రోజుల ప్రణాళికలో బాగంగా ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద నీటి నల్లాలకు మూతలు వేయాలని, నీరు వృథా కాకుండా చూడాలని సూచించారు. వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇండ్లలో నీరు నిల్వకుండా నివారించాలన్నారు. తడి, పోడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారుగండ్ల శ్రీనివాస్, టిఎంసి శ్వేత, ఎఇ తిరుమల్లయ్య, గౌసుద్దీన్, మనోజ్, బషుమియా, శివప్రసాద్, సమ్మి పాల్గొన్నారు.

# గిరిజన జాతి అభివృద్ధికి హక్కుల సాధనకు బంజార సేవాసంఘ్ కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సమాజంలో సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన గిరిజన జాతి అబివృద్ధికి, గిరిజనుల హక్కుల సాధనకు ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ విశేష కృషి చేస్తుందని ఆల్ ఇండియా బంజార సేవ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండునాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ధారావత్ వీరన్ననాయక్ లు అన్నారు. సోమవారం స్థానిక బంజార భవన్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ జిల్లా అధ్యక్షునిగా గుగులోతు నాగునాయక్ ప్రమాణస్వీకార మహోత్సవంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన జాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. గిరిజనజాత అంతా ఏకతాటిపై ఉంటూ మన హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజన జాతికి ఎలాంటి సమస్యలు ఉన్న ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ ముందుండి పోరాడుతుందన్నారు. సూర్యాపేట జిల్లా నూతన కమిటి గిరిజన జాతికి అండగా ఉంటూ ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ బలోపేతానికి కృషి




చేయాలన్నారు. నూతన అధ్యక్షులు నాగునాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సీనియర్ నాయకులను కలుపుకుని బంజారాలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై పోరాటంచేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాములునాయక్, రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపినాయక్, లచ్చునాయక్, వివి నాయక్, అజయ్‌నాయక్, కాలేరాం నాయక్, హుస్సేన్, పాండునాయక్, పులియానాయక్, వెంకన్న, సోమ్లానాయక్, చత్రునాయక్, అమృనాయక్, రెడ్యనాయక్ పాల్గొన్నారు.

# పేదల దాహార్తి తీర్చడమే వైఎస్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** పేద ప్రజల దాహార్తి తీర్చడమే వైఎస్ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని వైయస్సార్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండలంలోని నూతన గ్రామ పంచాయతీ ఆబిద్‌నగర్‌లో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మంచి నీటి శుద్ధి కేంద్రం (వాటర్ పిల్టర్ )ను గ్రామ ప్రజలకు బహుకరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోలు, ఆబిద్ నగర్ కాంగ్రెస్ నాయకులు షీలా బాలక్రిష్ణ, సంగ్ సంతోష్ రెడ్డి, లోట్ల రాంరెడ్డి, సామ విఠల్ రెడ్డి, నల్లమాస విశ్వనాథం, బీసా నరహరి, నరేష్, సింగనబోయిన ప్రవీణ్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో రక్తదానం

**ప్రజాపక్షం/కోదాడ:** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆవిర్భవించి జూలై 1 నాటికి 70 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కోదాడలోని ఎస్‌బిఐ శాఖల ఉద్యోగులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన ఉద్యోగులను అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు. తమ బ్యాంకు 71వ వసంతలోకి అడుగుపెడుతున్నసందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోదాడలోనే తమ బ్యాంకు ఉద్యోగులు 90 మందికి ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజనల్ సెక్రటరీ చింతపల్లి భాస్కర్, బ్రాంచ్ మేనేజర్లు జంగాల వీరస్వామి, సందీప్‌కుమార్, దవనం నరేష్, వంశీకృష్ణ, మేకల సాయికృష్ణ, పేర్ని సూర్యతేజ, నాగిరెడ్డి వెంకటరత్నం, చిట్టిబాబు, పవన్‌శర్మ, సాయి, సౌజన్య, శైలజ, అపర్ణ, భవాని, జావేద్‌పాషా, మోర వెంకటయ్య, రాము, నందన్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఈనెల 21, 22 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రస్థానానిన ప్రారంభించి సుధాకర్ ఆర్టీసీలో కార్మిక నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగారు. యాజమాన్యం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించారు. 2016లో జరిగిన సోసైటీ ఎన్నికల్లో కోఆపరేటివ్ సోసైటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. 2019 నుండి ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతిస్తలేరని ప్రభుత్వాలు మారిన పాలకుల విదానంలో తేడా లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, కార్మిక వర్గం ఐక్యపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలను ఉధృతం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** యుదోన్మదంతో సామాన్య ప్రజలను బలికొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేస్తూ ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హల్‌లో సోమ, మంగళవారం రెండు రోజుల పాటు జరిగే సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి పార్టీ సభ్యుల, రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజేపి మోడి పద్ధతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతుల్లోల సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం నాయకులు మట్టపల్లి సైదులు, కోట గోపి, చెరకు ఏకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, అవిరే అప్పయ్య, వల్లపుదాసు, సాయికుమార్, చిట్లింటి యాదగిరి, నాగమణి పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని కొండాపూర్ బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనె జహంగీర్ బావ శ్రీపతి వెంకట స్వామి మరణించడంతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బద్దుతాండలోని తుల్చ తండాలో గువులోత్ చాప్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ సురేష్ నాయక్, సింగం వెంకటేశం, మహిళా విభాగము మండల అధ్యక్షురాలు గోనె శోభ, పాండు నాయక్, సూర్య నాయక్ పాల్గొన్నారు.

## గొర్రెల ప్రాణాలు తీసిన టోల్ ప్లాజా నిర్వాహకుల నిర్లక్ష్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామానికి చెందిన ఆవుల శంకరయ్య గొర్రెలు మేపుకుని జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా గొర్రెలను జాతీయ రహదారి 65 పక్కన మేపెందుకు టోల్ ప్లాజా సమీపంలో రాగ అక్కడ టోల్ ప్లాజా ఐమాక్స్ లైట్ల కోసం రోడ్డు పై నిర్లక్ష్యంగా ఏర్పాటు చేసిన విధ్యుత్ వైరు వలన తన 4 గొర్రెలు, ఒక మేక మృతి చెందాయని, విధ్యుత్ షాక్‌తో గొర్రెల మృతికి కారణమైన పంతంగి టోల్ ప్లాజా యాజమాన్యం సిబ్బంది పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఎగ్గిడి క్రిష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మండల కేంద్రంలో పెద్ద గ్రామ పంచాయతీ అయిన మోటకొండూర్ పట్టణానికి 23 ఇండ్లు ఇవ్వడం చాలా బాధాకరమని, మోటకొండూరు పట్టణానికి 200 ఇండ్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులకే కాదు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, మాజీ కోఆప్షన్ ఎండి బురాన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ నాయకులు జీవిలీకపల్లి వెంకటేష్, నల్ల జాంగిర్, బిఆర్ఎస్ మండల నాయకులు బులగాని లక్ష్మీ నారాయణ, బాల్ద లింగం రేగు నాగులు, దడిగా మధు, పల్లపు మధు, బోట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్, బోట్ల నరేష్, నాంపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అక్రమంగా ఆటోలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన పట్టణంలోని నంది పాడు గ్రామ శివారులోని కేశవ దామా హోటల్ వద్ద సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలానా అతని భార్య షేక్ షాహినాలు ఉప్పు, ముగ్గు అమ్ముతూ అదే సమయంలో తెల్ల రేషన్‌కార్డుదారుల వద్ద తక్కువ ధరకు పీడీఎస్ బియ్యంను కొనుగోలు చేస్తుంటారు. ఈ విధంగా పీడీఎస్ బియ్యంను కార్డు దారుల నుంచి కొనుగోలు చేసిన 5క్వింటాళ్ల బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు



ఆటోలో త్రిపురారం వైపు వెళ్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అట్టి ఆటోను పట్టుకోని తనిఖీ చేయగా పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. పీడీఎస్ బియ్యాన్ని, ఆటోను స్వాధీనం చేసుకోని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న సర్కార్

**ప్రజాపక్షం/మోటకొండూర్** : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సమయాత్తమవుతున్నట్లు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలని క్రిందిస్థాయి క్యాడర్ కు ఆది నాయకత్వం ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ఎవరికి వారే తమ తమ పార్టీ శ్రేణులను సన్నద్దం చేస్తున్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్ అధికారులు ఎన్నికల సంబంధించిన పనులను పూర్తి చేశారు. వార్డుల వారీగా ఓటరు జాబితా రూపొందించి పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ పూర్తచేసి సిబ్బందికి, అధికారులకు ఎన్నికల సంబంధించి శిక్షణ కూడా పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్లు రెడీ చేశారు. ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చిన ఎన్నికల నిర్వహించేలా పంచాయతీరాజ్ శాఖ గ్రౌండ్ ప్రిపేరు చేసింది. సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల లెక్కతేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ తుది దశకు చేరుకున్నది.గతంలో కంటే ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీ లు పేరగడంతో సర్పంచ్ స్థానాలు పెరగనున్నాయి. రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి అయినప్పటికీ విడుదల కాకపోయేసరికి ఆశవహులు నిరాశక్తిలో ఉన్నారు. నోటిఫికేషన్ విడుదలతో ఆశావహులు మరింత పెరిగె అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇటీవల రైతు బరోస, ఇందిరమ్మ ఇండ్ల జాబితా, నూతన రేషన్ కార్డుల మంజూరి, ఆరు గ్యారంటీ పథకాలు అ మలు లాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కలిసొచ్చేవిదంగా ఉన్నట్లు ఊహగానాలు వినిపిస్తుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రభుత్వానికి అనుకూలంగా మారడంతో ఎన్నికల నిర్వహణకు ఇదే మంచి సమయమని భావిస్తున్నట్లు సమాచారం.

## ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/చండూరుః** ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను జూలై 7న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో ఎంఆర్పీఎస్ సదస్సు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు యేసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జూలై 7న ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని గ్రామా



లలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఆకారపు గణేష్ , కార్యదర్శిగా గంటకంపు రాజు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ , ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్ , చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ , సీనియర్ నాయకులు గంటకంపు అశోక్ అదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం



**ప్రజాపక్షం/మునగాల:** మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హనికరమని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు, ఆర్థికపరమన సమస్యలు ఎదురవుతాయని, కుటుంబాలు చిన్నభిన్నం, పిల్లలపై ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చక్కనైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం పోలీసు వారికి అవసరమని కోరారు. అంతకు ముందు డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలోమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, తహసిల్దార్ బి.రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఎపీవో శైలజ, పంచాయతీ కార్యదర్శి శ్వేత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోహింగ్యాలను వెంటనే అరెస్ట్ చేయాలని శివసేన వినతి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : జిల్లాలో ఎటువంటి భారత గుర్తింపు లేకుండా సంచరిస్తు ప్రార్ధనా మందిరాలలో తల దాచుకున్న సంఘ విద్రోహకులను గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని కోరుతూ సోమవారం శివసేన రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బాతరాజు వెంకటేష్, పూస శ్రీనివాసులు, చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ళ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోహింగ్యాల వలన దేశంలో విద్రోహం పెరుగుతుందని పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన నాటి నుండి నేటి వరకు కొన్ని ప్రార్ధన మందిరలలో తల దాచుకున్న సంఘ విద్రోహకులు ఉన్నారని అలాంటి వారిని దేశ భక్తులు కుడా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాంపాక మహేష్ కుమార్, గంధమల్ల ముత్యాలు, అన్నీబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం



**ప్రజాపక్షం/వలిగొండ :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, ఉపాధ్యక్షుడు బండారు మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ సెక్రెటరీ కొడతారు కర్ణాకర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు, పోలపాక నరసింహ, దామర అంజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన కురుమ సంఘం నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీభవన్లో యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో కలిసి గొర్రెల మేకల లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో జనాభా ప్రాతిపదికంగా మంత్రి పదవి ఇవ్వాలని యాదవ, కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేశబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సోమ రమేష్, కురుమ నారి మల్లేష్ యాదవ్, పసల బాలయ్య, మొక్కల సతీష్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ఐగా ముత్తయ్య బాధ్యతలు

ప్రజాపక్షం/నందికొండ: విజయపురి టౌన్ నూతన ఎస్ఐగా ముత్తయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో హుజూనగర్ లో పనిచేసిన ముత్తయ్య నాగార్జునసాగర్ కు బదిలీపై రాగా నాగార్జునసాగర్ లో పనిచేస్తున్న ఎస్ఐ సంపత్ గౌడ్ నల్గొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సీఐ శ్రీను నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ప్రజలు, మీడియా మిత్రులు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, ప్రజా సంఘాల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

## సొంత ఇంటి సాకారమే ప్రభుత్వం కృషి



ప్రజాపక్షం /నిడమనూరు: పేదవాడి సొంత ఇంటి కల సాకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నిడమనూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు, సోమవారం మండల పరిధి బొక్క మంతల పహాడ్,ఊట్కూర్, నందికొండ వారి గూడెం, నారమ్మ గూడెం, గుంటిపల్లి, పార్వతీపురం, రాజన్న గూడెం తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగ్ కృష్ణయ్య, ఎడవల్లి వల్లపు రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, నరేందర్ రెడ్డిబాష్పాక నాగయ్య, బొల్లెపల్లి జానయ్య, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పెయింటింగ్

ప్రజాపక్షం/చండూరు: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. తన స్వగ్రామమైన ఉడుతలపల్లిలో ప్రభుత్వ పాఠశాల భవనానికి సొంత ఖర్చులతో పెయింటింగ్ వేయించారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కట్ట అలివేలు యాదగిరి విద్యార్థులందరికి నోట్‌బుక్స్ అను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీత , ఉపాధ్యాయుడు రాజేష్ ,బుషిపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఐఎన్‌టియుసి నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు కలిసి పాల్గొననున్నాయని ఆయన అన్నారు. ఈ సమ్మెకు కార్మికులందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఐఎన్‌టియుసి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, నాయకులు బెల్లంకొండ గురవయ్య, ముక్కంటి, సలిగంటి జానయ్య, కత్తుల రవీందర్, మద్దం నాగేందర్, పాలకూరి లాలు గౌడ్ పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్నారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్య తల్లిదండ్రులకు భారం, విద్యార్థులకు ఒత్తిడిగా మారిందన్నారు. ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులు కుటుంబాలపై తీవ్ర ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, ఫీజులు చెల్లించలేకపోతే విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం,టీసి ఇవ్వకపోవడం వంటి దుర్మార్గమైన చర్యలతో పిల్లలు మానసికంగా బాధపడుతున్నారని తెలిపారు . మరోవైపు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, పాఠశాల ల మూసివేతలు, పాఠశాలల నిర్వహణలో నిర్లక్ష్యం రాష్ట్ర విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేసిందని "ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలల స్థాయికి తీసుకెళ్తాం అన్న హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోలేక పోయింది అని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో కొనసాగుతున్న అన్యాయాలపై విద్యార్థుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ డిండి 15వ మండల మహాసభ

ప్రజాపక్షం/డిండి; జూన్ 29న డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిండి మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి పార్టీ శ్రేణులకు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల మహాసభ విజయవంతానికి గ్రామస్థాయి నుండి కార్యకర్తలు, మహిళలు, యువకులు, రైతులు ఎర్ర చొక్కాలను ధరించి, ఎర్ర జెండాలను చేతబట్టి కదం తొక్కుతూ మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి శాఖ కార్యదర్శి జనసమీకరణ విషయంలో పార్టీ సభ్యులను, కార్యకర్తలను మహాసభకు తీసుకువచ్చేలా చొరవ చూపి మహాసభను విజయవంతం చేయాలని కనకాచారి సూచించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్ రెడ్డి, ఎంఎల్‌సి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. అంజయ్యనాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు కనకాచారి తెలిపారు.

# నేత్రదాన ఉద్యమానికి అందరూ కృషి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పట్టణంలోని గౌతమి కళాశాల అధిపతి పుట్టా వెంకట్ రమణా రెడ్డి తండ్రి పుట్టా దశరథ రెడ్డి ఆదివారం తిరుమల నగర్ లోని తమ స్వగృహంలో స్వర్గస్తులైనారు. మరణ వార్త తెలిసిన వెంటనే వీరి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలసి ఐ డొనేషన్ సెంటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు.ఈ సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఐ డొనేషన్ సెంటర్ ద్వారా 139 నేత్రదానాల ద్వారా సేకరించిన 278 కార్నియా అను కంటిపొర ల ద్వారా,278 మంది కార్నియా అంధులకు కంటిచూపును అందించగలిగామని తెలిపారు.ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దామర యాదయ్య మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ సభ్యుల సహకారంతో ఈ నేత్రదాన ఉద్యమాన్ని అందరికీ చేరువయ్యే విధంగా తమ కృషి చేస్తున్నామని ఈ ఐ డొనేషన్ సెంటర్ ప్రతిరోజు 24 గంటలు పని చేస్తూనే ఉంటుందని తెలిపారు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ కె వి ప్రసాద్,ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రసూష, డాక్టర్ నితీష, ఏచూరి శైలజ, ఏచూరి భాస్కర్, ఎల్ వి కుమార్, నిమ్మల పిచ్చయ్య, గోలి అమరేందర్ రెడ్డి, వేముల సాయికుమార్, అశోక్ ఎర్రమాద తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

ప్రజాపక్షం/చౌటుప్పల్ : ఖమ్మం జిల్లా కొమ్మినేపల్లి సంత నుండి హైదరాబాద్‌లోని కబేలాకు అక్రమంగా తరలిస్తున్న 5 ఆవులు, 5 ఎద్దులను ఆదివారం రాత్రి చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ శివారులో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా టిజిటీ 4720 బొలెరో వాహనం లో అక్రమం గా తరలిస్తున్న ఆవులను గుర్తించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కృష్ణ మాల్ సూర తెలిపారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు



ప్రజాపక్షం/మునుగోడు: అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని డిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని గంగోరిగూడెం కచలాపురం రావిగూడెం గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను భూమి పూజకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజా రామచంద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్,.గోపాగాని పాపయ్య పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో నెరవేరుతున్న ప్రజల సొంతింటి కల



ప్రజాపక్షం/డిండి; కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం అవుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతినాయక్ అన్నారు. సోమవారం డిండి మండలంలోని ప్రశాంనగర్ గ్రామంలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రం అందించి అనంతరం ఇంటి నిర్మాణంకై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొండ్రపల్లి రమేష్, డిండి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గణేష్, శాంతి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, లాలు, రంగయ్య, శంకర్, బాలకృష్ణ, తిరుపతి, సైదులు, లోక్య, శ్రీను, అంజి, లాలయ్య, లక్ష్మ య్య పాల్గొన్నారు.

## ముఖర్జీ ఆశయ సాధనకు కృషి

ప్రజాపక్షం/తుర్కపల్లి : జన సంగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్ పాల్గొన్నారు.



## రూ.5వేలు విరాళం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధికి సూర్యాపేట జిల్లాకు చెందిన వైద్యులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం కమిటీ సభ్యులకు రూ.5వేల విరాళం అందచేశారు. బీజేసీ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రౌండ్‌ను సందర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని సూచించారు. నడకతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, అలుగుబెల్లి రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

## బనకచర్ల నీటి సమస్యపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బనకచర్ల నీటి సమస్యపై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు నీటి జలాలపై అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతంరెడ్డి, పాండు, రవినాయక్, వినోద్‌నాయక్, అయూబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు అవగాహన

**ప్రజాపక్షం/డిండి;** ఐసిడిఎస్, ఐసిపిఎస్, హెల్త్ , విద్యా శాఖలు సంయుక్తంగా డిండి మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్ళి చేసుకోవాలని, మేనరిక వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్, పోషకాహార లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు కిషోర బాలికలు మొబైల్ వాడటం వలన కలిగే అనర్థాలు వివరించారు. ఐసిపిఎస్ అంజలి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 181, 100, మిషన్ వాత్సల్య పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఏఎన్‌ఎం, ఉపాధ్యాయనీలు మౌనిక, పావని, జ్యోతి, కిషోర బాలికలు పాల్గొన్నారు.




## మహిళా సాధికారతపై ఐసిడిఎస్ అవగాహన




**ప్రజాపక్షం/దేవరకొండ;** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం ఐసిడిఎస్ దేవరకొండ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం కేజిబివి దేవరకొండలో కిషోర బాలికలకు మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య తప్పనిసరి అని విద్య ద్వారానే అన్ని రంగాల్లో ముందుకు రావడం జరుగుతుందని ప్రతి ఒక్క బాలిక తప్పకుండా విద్యలో ముందుండి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఏసిడిపివో అనురాధ మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, మేనరికపు వివాహాల వల్ల పుట్టబోయే పిల్లలకు జరిగే పరిణామాలు, సేఫ్ టచ్, ఆన్‌సేఫ్ టచ్, న్యూట్రిషన్ లోపం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పిల్లలు ఫోన్ ఉపయోగించడం వల్ల వచ్చే సమస్యలు వివరించారు. సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ ఉపయోగించుకునే విధానం, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజిబివి ఎస్‌వో సునీత, ఉపాధ్యాయనీలు కవిత, ఏఎన్‌ఎం విద్యావతి, అంగన్‌వాడీ టీచర్ ప్రభావతి, పద్మావతి, సుశీల, ఆశా వర్కర్లు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడానికి సిఎంకు చేతులు వస్తలే...



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** అర్హులైన నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడానికి సీఎం రేవంత్ చేతులు వస్తలేవని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించి ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ అధికారులంతా కాంగ్రెస్ ఏజెంట్లని ఆరోపించారు.అధికార పార్టీ అండదండలతో అధికారులు నాయకులు బిఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నకిరేకల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పైన జిల్లా కలెక్టర్కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యలపై స్పందించినందుకే నేను డైరెక్ట గా జిల్లా కలెక్టర్ వద్దకు రావడం జరిగిందన్నారు. నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, చిన్నకాపర్తి మాజీ సర్పంచ్ బోయవాణి శ్రీను అర్జీలను కలెక్టర్ చూసి దాటవేసే ప్రయత్నం చేశారని రాజకీయ కుట్రతోనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితోనే అధికారులు తప్పుడు రిపోర్ట్ లు ఇస్తున్నారని తప్పుడు రికార్డుతో కేతపల్లి పంచాయతీ సెక్రెటరీపై వేటు వేశారని అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకే పని చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అనేక సమస్యల పైన గ్రీవెన్స్ డే లో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం శూన్యం అన్నారు. చిన్నకాపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ వ్యవసాయ క్షేత్రంలోని భవనాలను నేలమట్టం చేసి బిఆర్ఎస్ నాయకులను బెదిరిస్తూ నాన ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తున్నారని ఆరోపించారు.

## అర్చకుడిపై దాడికి నిరసనగా రాస్తారోకో




**ప్రజా పక్షం/ హాలియా:** మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ పూజారి వినోద్ శర్మ పై ఇతను భవాని అక్రమంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం హాలియాలో అర్చకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా ధర్మకర్త పిట్టల భవాని పూజారి వినోద్ శర్మ పై దాడి చేయడమే కాకుండా మూలవిరాట్ శివలింగంపై నీటిని పోయడాన్ని అర్చకులు తీవ్రంగా పరిగణించారు. ఇతర భవాని దంపతులు ఇప్పటికే ఎన్ఎస్పి స్థలాన్ని అక్రమంగా ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో ఇప్పటికే రెవిన్యూ అధికారులు కేసులు నమోదు చేశారు. అనంతరం హాలియా సీఐ సతీష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకూరు నారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు సభ్యులు బంధిలి పెద్ద సైదులు, పిల్లి తిరుపతయ్య, అంకి శెట్టి రమేష్, తన్నీరు పుల్లయ్య, దండ రామ్ రెడ్డి, రమణారెడ్డి పుట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సి, కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సోమవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను సీడీపీవో మమత వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడానికి ముఖ్యంగా కారణం పేదరికం కాదని పిల్లలకు చదువు పట్ల ఆసక్తి లేకపోవడం వల్ల అని, పిల్లలు ఎప్పుడైతే చదువుపై శ్రద్ధ చూపుతూ ముందుకు వెళ్తారో వారికి బాల్య వివాహాలు కావని అన్నారు. అదేవిధంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నెంబర్లను ఎలా ఉపయోగించాలో వివరించారు. కార్యక్రమంలో వెంకటసింహ, స్రవంతి, నాగమణి, ప్రమీల, ప్రిన్సిపాల్ అరుణకుమారి, కోటేశ్వరి, శాంత, నర్మద, సువర్ణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ఓర్సు ఇంద్రసేన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్‌లను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన ఊరిలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలను అందించడం ఆనందంగా ఉందని ఇంద్రసేన తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ తాను చదవిన పాఠశాలకు తన వంతుగా సహాయ సహకారాలను అందించిన ఓర్సు ఇంద్రసేనను అభినందిస్తు పాఠశాల అభివృద్ధి యువత ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను సద్వినియోగం




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బాలలకు ఉన్న హక్కులను, అవకాశాలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకొని సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు సోమవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థినిలకు సూచించారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి విద్యార్థినిలకు వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి లక్ష్మణ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఉమెన్ హెల్ప్‌లైన్ శ్రీదేవి, పర్సనల్ హైజిన్ గురించి ఏఎన్‌ఎం అనూష, విద్యార్థి లక్ష్యాలను చేరే మార్గాలను అనురాధలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శౌరీలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, టీచర్లు అనురాధ, పద్మ ప్రియ, అనూష, లక్ష్మణ్, శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్ల అమలు తరువాతనే స్థానిక ఎన్నికలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు చట్టం అమలు చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉన్నా కూడా సమస్యను కేంద్ర ప్రభుత్వం మీదకు నెట్టడం నీచమైన చర్య అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలకు వెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉంటుందని ఆయన హెచ్చరించారు. బీసీలను చిన్న చూపు చూస్తున్న పార్టీలకు బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో మురళీయాదవ్, ఈశ్వరచారి, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు రైతులతో సిఎం ముఖాముఖి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** రైతు భరోసా లో భాగంగా రైతుల సాగు పెట్టుబడికై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 24 న రాష్ట్ర సచివాలయం వద్ద నిర్వహిస్తున్న రైతు సదస్సు కార్యక్రమాన్ని జిల్లాలోని 93 రైతు వేదికల ద్వారా ప్రత్యక్షంగా వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.రైతు భరోసాలో భాగంగా జిల్లాలో సోమవారం వరకు 5 లక్షల 12 వేల మంది రైతులకు, 678 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, ఇతర మంత్రులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఈ రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని, అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, అందువల్ల జిల్లాలోని 93 రైతు వేదికల పరిధిలోని రైతులు సాయంత్రం 4 గంటలకే సంబంధిత రైతు వేదికలలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను ప్రతి రైతు వేదికకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.



# మండల కేంద్రాలలో రైతు సంబరాలు నిర్వహించాలి : ఎమ్మెల్సీ

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రేపటి నుంచి నాయకులు, కార్యకర్తలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రైతు సంబరాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని అన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద 6,300 కోట్లు రైతుల ఎకౌంట్లో జమ అయిందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మామిడి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# నా పొలంలోకి వెళ్లడానికి బాట ఇప్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిలోకి బాట ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఓర్సు గంగరాజు కోరారు. సోమవారం నల్లగొండ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ మండలం నర్సింగ్ పట్ల గ్రామానికి చెందిన మేము ఇద్దరం అన్నదమ్ములము మా తండ్రి సంపాదించిన ఆస్తిని సమానంగా పంచి ఇవ్వడం జరిగిందని మా అన్న ఓర్సు నరసింహ అతని కొడుకు శంకర్ మోసం చేసి దౌర్జన్యంగా మూడు ఎకరాల భూమిని నరసింహ భార్య పేరు మీద పట్ట చేయించాడని ఆరోపించారు. ఈ విషయం తెలిసినప్పటినుండి తాను అనేకసార్లు వారిని అడిగిన సందర్భంలో నా పైన దాడి చేసి నన్ను బెదిరించారని అదేవిధంగా తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిలో కి వెళ్లనీయకుండా ఇబ్బందులకు గురి గ్రూప్ చేస్తున్నాడని వీరి ద్వారా నాకు ఉందని దీనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# గుంపులు గుంపులుగా ప్రజలతో తహసీల్దార్ కార్యాలయాలు



**ప్రజాపక్షం/ఉండవెల్లిః** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం జనాలతో గుంపులు గుంపులుగా సందడితో నిండిపోయింది. సోమవారం రైతులు పెద్ద ఎత్తున భూ సమస్యలపై పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సదస్సులో పెట్టిన దరఖాస్తులను పరిశీలన నిమిత్త పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వివిధ గ్రామాల నుంచి తాసిల్దార్ కార్యాలయం చేరి సమస్యల పరిష్కారం కోసం నిరీక్షించే పరిస్థితి ఏర్పడింది. ఉండవెల్లి మండల పరిధిలోని 16 గ్రామపంచాయితీలోనూ భూ సమస్యల పైన 97 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఆన్‌లైన్ నమోదు చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ప్రభాకర్ తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం నిబంధనలు పాటించి పరిష్కారానికి మార్గం చూపుతామని వారు తెలిపారు. అల్లంపూరు మండలంలోని 13 గ్రామ పంచాయితీలోని 630 దరఖాస్తులు రైతుల సమస్యలపై వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 14 వరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. గ్రామ రెవెన్యూ సదస్సు వల్ల భూ సమస్యల పరిష్కారానికి సుగుణమైందని తాసిల్దార్ మంజుల తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం, శేక్‌పల్లి గ్రామం నుందు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్దిదారునికోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సంపత్ అండతో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు, హౌసింగ్ ఎఈ ప్రియాంక, పంచాయత్ సెక్రెటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జ్ఞాన చైతన్యంతో సమాజంలో మార్పు రావాలి




**ప్రజాపక్షం/బీబీనగర్ ః** జ్ఞాన చైతన్యం ద్వారానైనా సమాజంలో మార్పు రావాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ చింతకింది కాశీం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జ్ఞాన చైతన్య సదస్సుకు ఆర్గనైజర్ పొట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాశీం ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ జాతిలో మార్పు రావాలంటే ఆర్థిక, సామాజిక రంగాలతో పాటు చదువుతో చైతన్యం వస్తేనే మార్పు సంభవిస్తుందన్నారు. పట్టువదనని విక్రమార్కుని లాగా ఈ జనం సమీకరణ కోసం కృషి చేసిన వెంకటేశ్వర్లను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగారం అంజయ్య, గొల్లపల్లి కుమార్, జేరిపోతుల నరసింహ, జేరిపోతుల నగేష్, బొడ్డు కిషన్, నరసింగరావు, దళిత జాతి ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ లీగల్ సెల్ జిల్లా కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరం



**ప్రజాపక్షం/డిండి;** విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో లక్ష్యాన్ని చేరి సమాజంలో గౌరవ ప్రదంగా ఉండాలని డిండి ఎస్ఐ బోదాసు రాజు విద్యార్థులకు సూచించారు. సోమవారం డిండి ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరుకూడా మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, మత్తు పదార్థాలు అలవాటు పడిన వారు జీవితంలో అన్ని కొల్పొయిబంగారు భవిష్యత్తును నాశనం చేసుకొనే వీలుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడులు ప్రపంచ శాంతికి విఘాతం



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రపంచంపై తన ఆధిపత్యం కోసం అమెరికా చేస్తున్న యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు. భువనగిరి ప్రిన్స్ చౌరస్తాలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, వడ్డేబోయిన వెంకటేష్, ఎదునూరి మల్లేష్, కొండ అశోక్, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కోడి నరేష్ భార్య కోడి నవ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కోడి నరేష్ స్నేహితులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 200809 బ్యాచ్ తరుపున మిత్రుల సహకారం తో 50 వేల రూపాయల ను సోమవారం నరేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోటి నరేష్, పిట్టల సురేష్, మిర్యాల నాగరాజు, పందుల సుఖేందర్, భీమనపల్లి స్వామి, సిరిగమల్ల రమేష్,భీమనపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలీదాన్ దివస్ ను సోమవారం నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీలో నందికొండ మున్సిపాలిటీ బిజెపి పట్టణ అధ్యక్షులు ఎర్రబోయిన రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ జిటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు రమణయ్య, పట్టణ ఉపాధ్యక్షురాలు కేవెన్ సుమ, రమణమ్మ పాల్గొన్నారు.

# ప్రజాపక్షం/చండూరుః జనసంఘ్ వ్యవస్థాపకులు ,మాజీ కేంద్ర మంత్రి డాక్టర్



# భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి



**-భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**
**-మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్దంగా చేపట్టి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూసేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గతేడాది వచ్చిన వరద మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని వీటి కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో ఐదు కిలో మీటర్ల మేర పనులు జరుగుతున్నాయన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టాభూమి సేకరణ చేయాలని నిర్ణయించామన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టాభూముల రైతులతో పలుమార్లు చర్చించి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమిని పట్టాదారులకు అప్పగించాల్సి ఉంటుందన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలన్నారు. ప్రకాష్ నగర్ చెక్‌డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా ముంపు పెరుగుతుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. అనంతరం సీతా రామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. భూ సేకరణ ఎంజాయ్‌మెంట్ సర్వే వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇరిగేషన్ డిఈ రమేష్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రైతు సదస్సులు వీక్షించడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా రూ.9000 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో జమైనట్లు 58 రైతు వేదికలలో రైతు సదస్సుల సందర్భంగా పండుగ వాతవరణాన్ని కల్పించాలన్నారు. నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆడియో, వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపం లేకుండా సరి చూసుకోవాలన్నారు. మహిళా రైతులు కూడా తరలివచ్చేలా చూడాలన్నారు. హాజరైన రైతుల వివరాలు ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు.

# ప్రజావాణిలో పాల్గొన్న కమిషనర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుదారుల సమస్యలు ఏమిటో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అప్పగించారు. బుర్హాన్‌పురంకు చెందిన సుజాత పాత కాలువ డ్యామేజ్ అయి నీరు పోవడానికి ఇబ్బందిగా ఉందని మరమ్మతులు చేయాలని దరఖాస్తు చేశారు. పుట్టకోటకు చెందిన బి. వెంకటరెడ్డి తమ ఇంటికి రెండు వాటర్ పన్నులు వస్తున్నాయని వాటిని పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. నగర పరిధిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

### పలు డివిజన్లలో గ్యాంగ్ వర్క్...

100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 15, 31, 39, 55 డివిజన్లలో 20 మంది వర్కర్లతో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి పారిశుధ్య పనులు చేపట్టారు. మ్యానువల్‌గా కాని వారిని జేసిబిలను ఉపయోగించి కాలువను శుభ్రం చేశారు. బుష్ కటింగ్, ఓపెన్ ప్లాట్లు క్లినింగ్ చేపట్టారు. ట్రాక్టర్ల ద్వారా చెత్తను తొలగించారు. హార్టికల్చర్ ఆఫీసర్ గొల్లగూడెం ఈద్గా పార్కును సందర్శించి పార్కు నిర్వహణను పరిశీలించారు. మొక్కల సంరక్షణ తనిఖీ చేశారు. 54వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న పార్కును, 46వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న సిసి డ్రైన్లను డిప్యూటీ ఈఈ పరిశీలించారు. కమర్షియల్ ఏరియాలో రోడ్ల పక్కన, డివైడర్ల పక్కన ప్రాంతాల్లో జటాయు వాహనం ద్వారా చెత్తను తొలగించారు.

# వ్యవసాయ కార్మిక మహాసభను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జులై నాలుగున కొణిజర్లలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ ఖమ్మంజిల్లా 26వ మహాసభను జయప్రదం చేయాలని ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దొండపాటి భవన్‌లో పిట్టల రాంబాబు అధ్యక్షతన జరిగిన మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి వ్యవసాయ కార్మిక హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తుందన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనేక పోరాటాలతో వెట్టిచాకిరి విముక్తి, ఉపాధి హామీ పథకాన్ని సాధించుకున్న ఘనత వ్యవసాయ కార్మిక సంఘానిదే నన్నారు. ఈ మహాసభలలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా నాయకులు పివి రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కంపసాటి వెంకన్న, పిట్టల రాంబాబు, రైతు సంఘం నాయకులు సోమయ్య, ఆహ్వాన సంఘం అధ్యక్షులు తోటపల్లి సీతారాములు , ప్రధాన కార్యదర్శి స్వర్ణ రమేష్, చింతల మల్లయ్య, బండారం వెంకన్న, వెంకటేశ్వర్లు నాయుడు, వెంకన్న, కె. ప్రసాద్, రాములు, నాగేశ్వరరావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గిరిజన యువత అన్ని రంగాల్లో ముందుండేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని అడిషనల్ ఎస్‌పి నరేందర్ అన్నారు. ఇందులో భాగంగా గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులు ఆయన తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందంర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నివశించే యువతకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. క్రీడాపోటీలు నిర్వహిండంతో పాటు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువత కొందరు మద్యానికి బానిసలై వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలు విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ఏజెన్సీలోని అన్ని పిఎస్‌ల పరిధిలోని యువతకు డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరుగుతుందన్నారు. అనంతరం యువత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. లైసెన్సులు ఇచ్చేందుకు కృషి చేసిన గుండాల సిఐ రవీంధర్, కానిస్టేబుల్ శంకర్ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డిఎస్‌పి ఎన్ చంద్రభాను, ఎస్ఐ రవూఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మోములో చిగురించిన ఆశలు..!



**ప్రజాపక్షం/పెనుబల్లిః** శనివారం రాత్రి, ఆదివారం ఒక మోస్తారు వర్షం కురిసింది. పెనుబల్లి మండల రైతాంగ అశలు చిగురించాయి. సహజం గా జూన్ నెల చివరలో రైతులు సాగు పనులు మొదలు పెడతారు. అందులో భాగంగా పత్తి, మిర్చి సాగు రైతులు రైతులు దుక్కి దున్ని విత్తనాలు నాటారు. జూన్ నెల ప్రవేశించి 15 రోజులు దాటుతున్న వర్షాలు కురవక పోవడంతో రైతన్నలు ఆందోళన చెందారు. వరి పొలాల్లో వరి సాగు రైతులు నార్లు పోసి వర్షం కోసం ఆకాశవైపు చూశారు. పెట్టిన పెట్టుబడి నష్టపోయి మరలా వ్యవసాయ పనులకు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడి ఆర్థిక భారం మోయవలసి వస్తుందేమోనని దిగులు చెందుతున్న తరుణంలో శనివారం రాత్రి, ఆదివారం కురిసిన ఓ మోస్తారు వర్షం ప్రస్తుతానికి అన్నదాతలకు ఊరట లభించింది. వాతావరణం వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతు ఆశ పడుతున్నాడు. కాలం సరిగ్గా చూసి రైతు పెట్టుకున్న ఆశలు అడియాసలే కాకుండా వర్షాలు మెండుగా కురుస్తాయని ఆశించి రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించాలి



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీలో కమీషనర్ చింతా వేణు అధ్యక్షతన మెప్మా ఆర్‌పిలు, సిఎల్‌ఎఫ్ ఈసి సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌ఎల్‌ఎఫ్, డ్వాక్రా సంఘాల పనితీరు, బ్యాంక్ లికంఏజి, స్త్రీనిధి వసూలు, ఇందిరా మహిళా శక్తి యూనిట్స్, స్ట్రీట్ వెండర్స్ గ్రూపుల ఏర్పాటు, ప్రతినెల ఎస్‌ఎల్‌ఎఫ్ పరిధిలోని ఎస్‌హెచ్‌జి మీటింగ్ పెట్టాలని అట్టి మీటింగ్‌లో ప్రభుత్వ పథకాలు, రాబోవు వర్షాకాలం సీజన్‌లో పరిసరాల పరిశుభ్రత డ్రైడే కార్యక్రమాలు వార్డులు వారీగా చేయాలని కమీషనర్ చింతా వేణు తెలిపారు. మెప్మా జిల్లా కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ పంచ సూత్రాల గురించి చెప్పడం జరిగింది. దీనిలో ఎస్‌హెచ్‌జిలు, ప్రతి నెల పొదుపులు, మీటింగ్ పుస్తకాలు తీసుకోవడం, అంతర్గత అప్పులు తీసుకోవడం, సక్రమంగా తిరిగి వసూలు చేసుకోవడం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు సిఎల్‌ఎఫ్, ఈసి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను పాడుచేసుకోవద్దు : ఎస్సై




**ప్రజాపక్షం/వైరాః** విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా హీల్ యువర్ మైండ్ అండ్ ప్లాంట్ ట్రీ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో గురువారం పోలీస్‌స్టేషన్ బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన, పిల్లలతో మొక్కలు నాటే కార్యక్యరమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీచుట్టు ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరభద్రంని పరామర్శించిన తమ్మినేని



**ప్రజాపక్షం/వైరాః** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంని వైరాలో తన నివాసంలో పరామర్శించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోల్కోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకుడు కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.